విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆడపిల్లల సమానత్వ సమాఖ్య రాష్ట్ర నాయకులు కృప

వికారాబాద్, ఫిబ్రవరి 12 : ఎన్నికల ముందు హామీ చేసిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి 15% నిధులను కేటాయించాలని, కేవలం 7.3% కేటాయించడం సరికాదని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య రాష్ట్ర నాయకులు కృప అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథిగృహంలో కళాశాల విద్యార్థినీలు, ఎంవీఫౌండేషన్, బాలల హక్కుల పరిరక్షణ కమిటీ తదితర సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన నిధులు కేటాయించకపోవడం వల్ల మూడు సంవత్సరాల నుంచి ఫీజురీఇంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు రాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. ప్రభుత్వం స్పందించి ఫీజురీఇంబర్స్‌మెంట్‌ను నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు అన్ని రకాల విద్యాసంస్థలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. బోధన బోధనేతర సిబ్బందిని నియమించాలని, అన్ని కేజీబీవీ లలో అన్ని రకాల ఇంటర్మీడియట్ గ్రూపులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలకు పక్క భవనాలను నిర్మించాలని తెలిపారు. అన్ని గ్రామాలకు విద్యార్థుల రవాణా సౌకర్యం అదనపు బస్సులను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు శివరాజ్, నాగరాజు, టాస్ జిల్లా నాయకులు సానియా, రేణుక, సంజన, ఎస్ఎఫ్ ఐ నాయకులు సతీష్ , ఎన్జీవో ప్రతినిధులు నరసింహులు , యాదయ్య, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, ఆశాలత, దేవ కుమారి , ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

తాండూరు రూరల్, ఫిబ్రవరి 12 ః తాండూరు మండలం, అంతారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన దస్తగిరిపేటలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవి కల్యాణం వైభవంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామివారి పల్లకీ సేవ అనంతరం రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయం గోవింద నామ స్మరణతో మార్మోగింది. తాండూరు మండలంలోపాటు టౌన్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు.

కులకచర్ల, ఫిబ్రవరి 12 : ఈ నెల 13 నుంచి 15వరకు చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ తాలుకా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్‌మహారాజ్, మరియమ్మ దేవి విగ్రహప్రతిష్ఠాపన, దేవాలయ ప్రారంబోత్సవ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, సీటీవో రాంచందర్ కోరారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు.

సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ పరికరాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బుయ్యాని

తాండూరు రూరల్, ఫిబ్రవరి 12: ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో 75 శాతం సబ్సిడీతో 175 మంది రైతులకు స్ప్రింక్లర్స్ అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని సిరిగిరిపేట గ్రామ సమీపంలో నిర్మించిన పీఏసీఎస్ గోదాంను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో తుంపర్ల సేద్యం కోసం రైతులకు పరికరాలు అందజేస్తున్నదని తెలిపారు. రైతు కేవలం రూ.7,500లు మాత్రమే డీడీ కడితే సరిపోతుందన్నారు. అదేవిధంగా రైతు పండించిన ధాన్యాన్ని నిల్వ ఉంచుకునేందుకు గోదాం ఉపయోగపడుతుందన్నారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు 12 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో గోదాంను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, జిల్లా ఉద్యావణ శాఖ అధికారి సత్తార్, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, మాజీ ఎంపీపీ శరణుబసప్ప, మాజీ ఎంపీటీసీలు రాజ్‌కుమార్, ఉత్తమ్‌చంద్, రాందాస్, జన్నె నాగప్ప, వడ్డే శ్రీనివాస్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపిక

వికారాబాద్, ఫిబ్రవరి 12: ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ఈనెల 28న హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు బషీరాబాద్ మండలం స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.డి. యాసీన్ ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల దరఖాస్తులలో జాతీయ కమిటీ ఎంపిక చేసిన 31మందిలో యాసీన్ ఒకరు. మన ప్రపంచంలో సైన్స్ సెమినార్ అంశంపై, వివిధ ఉప అంశాలతో వినూత్న బోధనావిధానాలను తెలుపుతూ రాష్ట్ర స్థాయి సెమినార్ కోసం, సైన్స్ ఎడ్యు కేషన్‌తో అనుబంధించబడిన ఉపాధ్యా యులు, అధ్యాపకులు, ఇతర క్షేత్రస్థాయి కార్యదర్శులు, ఎన్జీవోల నుంచి సెమినార్ పత్రాలు ఆహ్వానించారు. అభ్యసన పునర్బలనం కోసం సాంకేతిక క్రీడా పద్ధతి అంశంపై యాసీన్ సెమినార్ పేపర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.
అరుదైన ఘనత పొందిన యాసీన్‌కు పలువురు విద్యాధి కారులు, ఉపాధ్యా యులు అభినం దనలు తెలిపారు. ఆయన ప్రస్తుతం ఎస్‌సీ ఈఆర్ టీలో ఫ్యాకల్టీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

బంట్వారం, ఫిభ్రవరి 12 : అనుమానాస్పదంగా ఓ మహిళ మృతి చెందిన ఘటన బంట్వారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. ఎస్ఐ శ్రీశైలం కథనం మేరకు.. మండల పరిధిలోని తొరుమామిడి గ్రామానికి చెందిన ముస్కాన్ బేగం (21) ఎనిమిది నెలల గర్భవతిగా ఉండగా కొన్ని రోజుల క్రితం అబార్షన్ అయింది. కాగా మంగళవారం రాత్రి 12 గంటల ప్రాంతంలో ముస్కాన్‌బేగం మృతి చెందింది. ఈ నేపథ్యంలో తన కూతురు ముస్కాన్ మృతి పట్ల తమకు అనుమానం ఉందని, దీనిపై విచారణ చేయాల్సిందిగా స్థానిక పోలీసులకు తండ్రి షేఖ్ జమీరుద్దీన్ ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి, శవ పంచనామా చేసి, కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్ఐ చెప్పారు.

సేవాలాల్ జయంతిరోజు సెలవు దినంగా ప్రకటించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు

కులకచర్ల, ఫిబ్రవరి 12 : ఈ నెల 15న సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కులకచర్ల మండల తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వ హించుకునేందుకు ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో కులకచర్ల మండల టీజీయూఎస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌నాయక్, వికారాబాద్ జిల్లా టీజీయూఎస్ అధ్యక్షుడు తిమ్యానాయక్, రాష్ట్ర కార్యదర్శి కంల్యానాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు చందర్‌నాయక్, మండల కార్యవర్గ సభ్యులు రాములునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు దామోదర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్, ఫిబ్రవరి 12: పౌర్ణమిని పురస్కరించుకొని దుద్యాల మండలంలోని అల్లిఖాన్‌పల్లి గ్రామ మర్రికుంట శివాల యంలో బుధవారం ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రావు యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేశ్, బిచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మిర్యాల నర్సింహులు, బసిరెడ్డి, నీలప్ప, రాములు, బస్సప్ప, రాంనాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ

కులకచర్ల, ఫిబ్రవరి 12: పౌర్ణమి సందర్భంగా బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ బుధవారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం దేవాలయంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, దేవాలయ కమిటి సభ్యులు, గిరిప్రదక్షిణ నిర్వాహకులు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాణిక్య ప్రభువు పల్లకీసేవ

పరిగి, ఫిబ్రవరి 12 : పరిగి మండలంలోని మిట్టకోడూర్ గ్రామంలో శ్రీ మాణిక్య ప్రభువు జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ప్రభువు పల్లకీసేవ నిర్వహించారు. భజనలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ భక్తి పారవశ్యంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకీసేవ కొనసాగింది. పెద్ద ఎత్తున గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల వారు తరలి వచ్చారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆడపిల్ల అంజమ్మ వీధి నాటకం ప్రదర్శించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపారు.

పెద్దేముల్ , ఫిబ్రవరి 12: పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ పొందిన 70 మంది ఎస్సీ మహిళలకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, ధారాసింగ్, శోభరాణి, మధులత, మోహన్ రెడ్డి, జితేందర్, లొంకా నర్సింహులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘరానా మోసగాళ్లు అరెస్ట్

పార్ట్‌టైమ్ జాబ్ ఇన్వెస్ట్ మెంట్ పేరుతో మోసం

రూ.25.36లక్షలు మోసపోయిన బాధితుడు

రూ.43.36లక్షలు కోల్పోయిన మరో వ్యక్తి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 11(నమస్తే తెలంగాణ): పార్ట్‌టైమ్ జాబ్ ఇన్వెస్ట్ మెంట్ పేరుతో ఆన్‌లైన్‌లో మోసం చేస్తున్న ఇద్దరు కేటుగాళ్లను రెండు వేర్వేరు సంఘటనల్లో సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి పల్నాడు జిల్లాకు చెందిన పగడాల ఉమామహేశ్, హైదరాబాద్‌కు చెందిన నవీన్ అనే ఇద్దరు ఘరానా మోసగాళ్లు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులను మోసం చేసి రూ.70లక్షలు కొట్టేశారు. దేశవ్యాప్తంగా 87 కేసుల్లో నిందితుడుగా ఉన్న నవీన్ తెలంగాణలోనే 14 కేసుల్లో నేరస్తుడిగా ఉన్నాడు. నిందితుడి నుంచి ఒక మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి నవీన్ చేతిలో ఆన్‌లైన్ మోసానికి గురై రూ.25.36లక్షలు కోల్పోయారు. బాధితుడికి గూగుల్ మ్యాప్స్ రివ్యూలతో కూడిన పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ చేస్తూ వాట్సప్ మెసేజ్ వచ్చింది. అదినిజమేనని భావించిన బాధితుడు దానిపై ఆరా తీశాడు. నవీన్ రెండు గూగుల్ మ్యాప్ లింక్‌లను షేర్ చేసి వాటిని రేట్ చేసి స్క్రీన్‌షాట్లను తీసి పంపమని సూచించాడు. ఆ తర్వాత టెలిగ్రామ్ ఐడిని ఇచ్చి బ్యాంక్ ఖాతా వివరాలను తీసుకున్నాడు. తక్కువ సమయంలో పెట్టుబడి ద్వారా ఎక్కువ లాభాన్ని పొందవచ్చంటూ ఒక వెబ్‌సైట్ లో నమోదు చేసుకోమని బాధితుడిని ఒప్పించాడు. నవీన్ మాటలు నమ్మిన బాధితుడు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నాడు. ట్రేడింగ్ మరియు పెట్టుబడికి సంబంధించిన సూచనలు ఫాలో అవుతూ టెలిగ్రామ్‌లో నవీన్ ఇచ్చిన బ్యాంక్ ఖాతాలు మరియు యూపిఐ ఐడిలకు డబ్బులు బదిలీ చేశాడు. కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టిన తర్వాత బాధితుడు తన నిధులను విత్‌డ్రా చేసుకోవాలని చూస్తే అవి విత్ డ్రా కాలేదు. మరిన్ని డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో బాధితుడు తాను మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌పోలీస్ సతీశ్‌రెడ్డి నేతృత్వంలో ఎస్ సురేశ్, పిసిలు రాజేశ్, మల్లేశంలు ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. మరో కేసులో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ఉమామహేశ్ నుంచి గోల్డ్‌మన్ సాక్స్ గోల్డ్ ఫైనాన్షియల్ లిమిటెడ్‌లో పనిచేస్తున్నానని ఆర్థిక వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలంటూ ఫేస్‌బుక్‌లో రిక్వెస్ట్ పంపారు. యూజర్‌ఐడి, పాస్‌వర్డ్ ఉపయోగించి వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించాడు. బాధితుడు వెబ్‌సైట్‌లో తన మొదటి పెట్టుబడిగా పది నలభైవేలు బదిలీ చేశాడు. వెబ్‌సైట్ లాభాల్లో కొంత భాగాన్ని విత్ డ్రా చేసుకోవడానికి అవకాశమివ్వడంతో బాధితుడు ఆ సైట్ నిజమైందేనని నమ్మాడు. మొత్తం రూ.43,36,146 వివిధ బ్యాంక్ ఖాతాల్లో వివిధ మొత్తాల్లో డిపాజిట్ చేశాడు. తన ఎమౌంట్‌ను విత్ డ్రా చేసుకోవాలని ప్రయత్నిస్తే రిస్క్ ఫీజు, ఎక్స్‌ఛేంజ్ ఫీజ్ అంటూ అదనపు డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఇన్‌స్పెక్టర్ సీతారాములు,ఎస్ఐ భవాని, ఏఎస్ఐ వెంకటేశ్, పిసిలు అబ్జర్, ప్రియాంక, ప్రతాప్‌లు ఈ కేసును ఛేదించారు. నిందితుడి వద్ద నాలుగు సెల్‌ఫోన్లు, షెల్‌కంపెనీ స్టాంప్, నాలుగు ఏటిఎం కార్డ్స్, నాలుగు చెక్ బుక్స్, ఒక పాస్‌బుక్ స్వాధీనం చేసుకున్నారు.

నేడు రాజకీయ పార్టీలతో సమావేశాలు

బంట్వారం/కోట్‌పల్లి, ఫిబ్రవరి 12 : బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లోని వివిధ రాజకీయా పార్టీల ముఖ్య నాయకులతో గురువారం సమావేశాలను ఏర్పాటు చేసినట్లు బంట్వారం ఎంపీడీవో రాములు, కోట్‌పల్లి ఎంపీడీవో డ్యానియల్ బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశాలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశాలు ప్రధానంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యం లో ఏర్పాటు చేశామని, రాజకీయా పార్టీల మండల అధ్యక్షులు, లేదా ప్రధాన కార్యదర్శులు మాత్రమే సకాలంలో హాజరు కావాలని వారు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **Smt. Neela Ramavath & Sri. Ramavath Nagaraju,** this public notice is being issued in general are hereby informed that my client lost the original Registered Sale Deed No. 6117/2016, pertaining to Smt. J. Bharatamma, pertaining to All that the piece and parcel of the Open Plot No. 774/9 North Part, admeasuring 133.33 Sq. Yards, in Sy. Nos. 47, 47/AA, 48, 48/A & 48/AA, situated at Turkayamjal Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Any Person/ institution/ authority having custody of the above said original link sale deed, may have produce/ give with relevant documents within 7 days hereof, the under signed and my client request not to misuse/ transact with the above stated documents from any persons/ institution and etc. Hence, this public Notice for lost of above stated documents.

R. SRUJANA, ADVOCATE,
Room No. 3, 4th Floor, Srinath Commercial Complex, S.D. Road, Patny Center, Secunderabad-03
Phone: 9182543727

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సహోద్యోగినికి వేధింపులు.. యువకుడిపై కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 12: తనతోపాటు పనిచేస్తున్న యువతిని.. ప్రేమించాలంటూ బెదిరిస్తున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. అమీర్‌పేటలోని హాస్టల్‌లో నివాసం ఉంటున్న యువతి(23) బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని ఓ ప్రైవేటు సంస్థలో మూడునెలలుగా ఉద్యోగం చేస్తున్నది. అదే సంస్థలో పనిచేస్తున్న మెట్టు విల్సన్ (23) అనే యువకుడు ఆమెను వెంటపడి వేధిస్తుండడంతో పాటు ప్రేమించాలంటూ ఒత్తిడి తీసుకువస్తున్నాడు. తనకు ఆసక్తి లేదని ఆమె చెప్పినా వినకుండా పలుమార్లు అమెవైపు చూస్తుండడంతో పాటు సోషల్ మీడియాలో రిక్వెస్ట్‌లు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అతడి వ్యవహారంపై సంస్థలో పనిచేస్తున్న మేనేజర్‌కు ఫిర్యాదు చేయగా విల్సన్‌ను మందలించాడు. అయినా పద్ధతి మార్చుకోకపోగా మరింత రెచ్చిపోయి.. ప్రేమిస్తున్నానంటూ అతడి ముందే చెప్పడంతో పాటు మేనేజర్ మీద దౌర్జన్యం చేసేందుకు యత్నించాడు. దీంతో తనను వేధిస్తున్న విల్సన్ మీద చర్యలు తీసుకోవాలంటూ బాధిత యువతి బుధవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత

పరిగి, ఫిబ్రవరి 12: కర్నాటక–తెలంగాణ సరిహద్దులోని తండాలో గంజాయి సాగుచేసి హైదరాబాద్‌కు మోటార్‌సైకిల్‌పై తరలిస్తుండగా పరిగిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేతృత్వంలోని బృందం పట్టుకుంది. వివరాల్లోకి వెళ్తే కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులోని నాడేపల్లి తండాలో తమ పొలంలో పండించిన గంజాయిని బుధవారం చౌహాన్ శ్రీనివాస్, అనిల్‌లు మోటార్‌సైకిల్‌పై హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నేతృత్వంలోని బృందం పరిగిలో వారిని పట్టుకొని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి మోటార్ సైకిల్ సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హశీష్ ఆయిల్ పట్టివేత

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): నిషేధిత హశీష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను ఆబ్కారీ ఎస్‌టిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.1.61లక్షల విలువచేసే 81గ్రాముల హశీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టిఎఫ్ ఎస్ఐ బాలరాజు కథనం ప్రకారం...విజయవాడకు చెందిన అరవింద్ నగరంలోని పలువురికి హశీష్ ఆయిల్ సరఫరా చేస్తాడు. ఇందులో భాగంగా నగరానికి చెందిన సాయి వివేక్ గ్రాము హశీష్ ఆయిల్‌ను రూ.1000చొప్పున అరవింద్ వద్ద కొనుగోలు చేసి, మార్కెట్‌లో గ్రాము ఆయిల్ రూ.1500నుంచి రూ.2000చొప్పున విక్రయిస్తాడు. సాయి వివేక్ తన అనుచరులైన అతుల్‌సింగ్, సాలేం రాజులతో కలిసి స్థానికంగా హశీష్ ఆయిల్ విక్రయాలకు పాల్పడుతున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ పోలీసులు సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టి కాలనీలో హష్ ఆయిల్ విక్రయిస్తున్న సాయి వివేక్, అతుల్‌సింగ్, సాలేం రాజులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు.

మిమ్మల్ని మీరు ఎలా కాపాడుకోవాలంటే..

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): గోపాలపురంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సులో నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వారి శ్రేయస్సు, స్వీయ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో జరిగే పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ వారిని వారు రక్షించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. డ్రగ్స్, లింగ వివక్ష, సైబర్ నేరాలు, స్వీయ భద్రత, ఆరోగ్యం తదితర అంశాలపై వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ సమాజంలో ఎలా మెలగాలో తెలియజేశామని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

స్పెషల్ డ్రైవ్‌లో 20 కేసులు నమోదు

రాచకొండ సీపీ, సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు హెచ్చరించారు. నిబంధనలను ఉల్లఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు ఎగ్గొడుతూ అక్రమంగా బ్లాక్‌మార్కెట్‌లో ఇసుకను విక్రయించే వారిపై నిఘా పెట్టి మంగళవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 20 కేసులు నమోదు చేశామని సీపీ తెలిపారు. భారీ భవనాలు, గృహాలు, రోడ్డు నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సరఫరా చేయాలని సూచించారు. అలాకాకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక అనేది సహజ సంపద అని నదుల్లో, ఏరుల్లో లభించే ఇసుకను ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని అనుమతుతో సేకరించాలని, అలా కాకుండా అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా తరలించే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అందుకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. ఎల్బీనగర్‌లో ఐదు, మల్కాజిగిరి జోన్‌లో 10, భువనగిరి జోన్‌లో 5 కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను, అందులో ఉన్న రూ. 17.36 లక్షల విలువైన 915 టన్నుల ఇసుకను సీజ్ చేశామన్నారు.

డ్రైవింగ్‌నేర్చుకునేందుకు వచ్చిన యువతికి వేధింపులు

షీ టీమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 12: కార్‌డ్రైవింగ్‌స్కూల్లో కామాంధుడు తిష్టవేశాడు. డ్రైవింగ్ నేర్చుకునేందుకు వెళ్లిన యువతి ఫోన్ నెంబర్ సేకరించి ఫోన్లు చేస్తూ..అసభ్యకరమైన మెసేజుల్ని పంపేవాడు. షీ టీమ్స్ పోలీసులకు యువతి ఫిర్యాదు చేయగా..కౌన్సిలింగ్ రమ్మంటూ కామాంధుడ్ని పిలిపించారు. కొంత కాలం తర్వాత మళ్లీ ఫోన్ చేయసాగాడతను. షీ టీమ్స్ సలహాతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధిత ఆ యువతి. పోలీసుల కథనం ప్రకారం..నెల్లూరు జిల్లాకు చెందిన యువతి (28) చార్టెడ్ అకౌంటెంట్ పూర్తి చేసుకుని.. సీఏ కోర్సులు అభ్యసించేందుకు గతేడాది జులైలో నగరానికి వచ్చి వెంగళరావునగర్ లోని ప్రైవేటు హాస్టల్లో నివాసం ఉంటుంది.
కారు డ్రైవింగ్ నేర్చుకునేందుకు హాస్టల్ పక్కనే ఉన్న విజయ డ్రైవింగ్ స్కూల్లో 28 రోజుల కోర్సు లో చేరింది. ఆ డ్రైవింగ